VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 02-11-2023 సంపుటి: 06 సంచిక: 58 పేజీలు: 8 వెల: రూ 3-00

# తెలుగుతనానికి నిలవృటద్దం వైఎస్సార్




**వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానంలో జగన్ గవర్నర్‌తో కలసి వివిధ రంగాల ప్రముఖులకు అవార్డులు అందచేత**
**అవార్డులు అందుకున్న ఉదయం జర్నలిస్టుల శివాజీ, చక్రధర్‌లు**





విజయవాడ,నవంబర్1:తెలుగుతనానికి, తెలుగు మాటకు, తెలుగు వాడి గుండె ధైర్యానికి పల్లెలు, పేదలు, రైతుల మీద మమకారానికి, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం వైఎస్సార్ అని ఏపీ సీఎం జగన్ అన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానంలో గవర్నర్ నజీబ్‌తో కలసి పాల్గొన్న జగన్... తన తండ్రి గొప్పదనాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు.గవర్నర్ నజీబ్, సీఎం జగన్ చేతుల మీదుగా ఏడు రంగాలకు 27 మంది అవార్డులు అందుకున్నారు. ఇందులో 23 మంది వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. నలుగురు వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. అవార్డుల ప్రదానం సందర్భంగా మాట్లాడిన సీఎం జగన్... ఆంధ్రప్రదేశ్ అవతరించి నేటికి 67 సంవత్సరాలైంది. వరుసగా ఈరోజుకు లెక్కేసుకుంటే ఇది మూడో సంవత్సరం ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మనం జరుపుకుంటున్నాం. మన రాష్టాన్ని వివిధ రంగాల్లో దశాబ్దాలుగా సుసంపన్నం చేసిన ప్రముఖులను గౌరవిస్తూ వైఎస్సార్ అవార్డులతో సత్కరించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాం. మన సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తూ వివిధ రంగాల్లో ఆకాశమంత ఎదిగినా సామాన్యులుగానే ఒదిగి ఉన్న అసామాన్యులకు ఇస్తున్న అవార్డులు ఇవి. ఈ సంవత్సరం 27 మందికి వైఎస్సార్ అవార్డులతో సత్కరిస్తున్నాం. ఇందులో నలుగురికి అచీవ్‌మెంట్, 23 మందికి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు ప్రదానం చేస్తున్నాం అన్నారు. తెలుగుతనానికి, తెలుగు మాటకు, తెలుగు వాడి గుండె ధైర్యానికి మన పల్లెలు, మన పేదలు, మన రైతుల మీద మమకారానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైఎస్సార్ పేరిట ఏటా రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డులు ప్రదానం చేస్తుంది. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం ఇలా ఏ రంగాన్ని తీసుకన్నా చరిత్ర మారుస్తూ ఎన్నో ముందడుగులు పడ్డాయి. ఇలాంటి రంగాల్లోవిశిష్ట సేవలంది స్తున్న గొప్ప వ్యక్తులకు ఈ ఏడాది అవార్డుల్లో చోటు దక్కింది. ఈ అవార్డులు అందుకుంటున్న వారంతా తమ రంగాల్లో వారి జీవితాన్ని త్యాగం చేసినవాళ్లే. వారసత్వాన్ని తమ భుజాలపై మోసిన వారే. వీరంతా మన జాతి సంపద. సమాజం ఇచ్చిన గుర్తింపు ఆధారంగా ప్రదానం చేస్తున్న ఈ అత్యున్నత అవార్డుల్లో ఈ మూడేళు







కూడా సామాజిక న్యాయం సంపూర్ణంగా వర్ధిల్లింది అని అభిప్రాయపడ్డారు. వ్యవసాయంలో పంగి వినీత వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. అదే రంగంలో అనంతపురానికి చెందిన వైవి మల్లారెడ్డి పురస్కారం అందుకున్నారు. ఆర్ట్ అండ్ కల్చర్ రంగంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన రంగస్థల నడుటు యడ్ల గోపాలరావుకు, తప్పెటగుళ్ల కళాకారుడు కోన సన్యాసి, తిరుపతికి చెందిన కంలకారీ ఆర్టిస్టు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానంద శాస్త్రికి అవార్డు వరించింది.

## కోర్టు ఆదేశాలు బేఖాతర్ చేసిన బాబు

**అనారోగ్య కారణాలతో బెయిల్ ఇస్తే ఆర్భాటాలు**
**చంద్రబాబు తీరుపై మండిపడ్డ సజ్జల**

విజయవాడ,నవంబర్1: ఏపీ హైకోర్టు స్పష్టంగా చెప్పినా... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిబంధనలు అతిక్రమించారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి తెలిపారు. బుధవారం నాడు సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు అనారోగ్య సమస్యలు అని కోర్టు బెయిల్ ఇచ్చింది. అత్యవసరంగా చికిత్స చేయకపోతే ఇబ్బంది అవుతుందని కోర్టు చెప్పింది. కోర్టు మానవతా ధృక్పథంతో బెయిల్ ఇచ్చి చికిత్స చేయించుకోమని చంద్రబాబుకు తెలిపింది... కానీ చంద్రబాబు కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేశారని ఆరోపించారు. మరి నిన్న రాజమండ్రి నుంచి చంద్రబాబు ఎలా వచ్చారో అందరూ చూశారు. మీడియా ఫోకస్ కోసం తరలించిన టీడీపీ శ్రేణులతో రోడ్లపై చంద్రబాబు హడావుడి చేశారు. ఏపీ ప్రభుత్వం తరపున సీఐడీ అధికారులు చంద్రబాబు నిన్న రాజమండ్రి నుంచి గన్నవరానికి వచ్చిన తీరును కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజమండ్రి నుంచి గన్నవరానికి మూడు గంటలు పట్టే ప్రయాణం 14 గంటలపైగా చంద్రబాబు సాగించారు. ఒక ఈవెంట్ లాగా చంద్రబాబు ప్రయాణం సాగింది. రోగి అని బెయిల్ తెచ్చుకుని చంద్రబాబు గన్నవరం 14 గంటలు ఎలా వచ్చారని ప్రశ్నించారు.



ఇది మోసం, వంచన కాదా... చంద్రబాబు న్యాయస్థానం ఆదేశాలు పాటించలేదు. రోగం ఉందని బెయిల్‌పై వచ్చి... పోరాటం అని ప్రచారం చేశారు. 2019లో యుద్ధం అయిపోయింది.. ఇప్పుడు యుద్ధం ఎక్కడది. టీడీపీ నేతలకు పోరాడే శక్తి లేకే దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌ని పొత్తు కోసం తెచ్చుకున్నారు. ఆయన భుజం మీద చేయి వేసి బలం ఉందని చెప్పేందుకు తహతహలాడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనకి ప్రజల మద్దతు ఉంది... ఇక యుద్ధం లేదు. అయినా ధర్మ యుద్ధం చేసేవారు లేరు. మారీచా యుద్ధం వాళ్లు చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత నారా లోకేష్ రోల్ టీడీపీలో ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. లోకేష్ ఢిల్లీ వెళ్తే... నారా భువనేశ్వరి వచ్చి యుద్ధం అంటున్నారు. ముందు వాళ్లలో యుద్ధం చేసేవారు ఎవరో వాళ్లే తేల్చుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవ చేశారు.

## కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోండి:-సీపీఎం




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 1 నిత్యం కరువుతో అల్లాడే ప్రాంతాలనే కరువు మండలి మండలాలుగా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసం ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగారు అని సిపిఎం పట్టణం మండల కార్యదర్శులు శ్రీకాంత్ కోయిలకొండ నాగరాజు ప్రశ్నించారు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక వేసిన పంటలు చేతికి అందక ఎకరాకు 40,000 నుంచి 60 వేల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయాము మమ్ములను ఆదుకోండి మహాప్రభో అంటూ రైతులు ఒకపక్క గోడు వెళ్ళబోస్తూ ఉంటే డోను ప్యాపిలి మండలాలలోని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నిద్రమత్తులో మునిగిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో డోను ప్యాపిలి మండలాలు లేకపోవడం ఆర్థిక మంత్రి నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు తెలిపారు కరువు రక్కసితో కడుపు మంటతో ఉన్న డోను ప్యాపిలి మండల లా రైతాంగం ఆర్థిక మంత్రి నిద్దుర మత్తు వదిలేలా రాష్ట్ర ముఖ్యమంత్రి మండలాల రైతన్న ఆదుకునే విధంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు చేతి కాడికి వచ్చిన పంటలు వర్షాలు లేక ఎండిపోతుంటే మండలాలలోని రైతాంగం వారి వారి పిల్లలను కుటుంబాలను బతికించుకోవడానికి బతుకు జీవుడా అంటూ ఇతర రాష్ట్రాలు హైదరాబాదు బెంగళూరు చెన్నై కేరళ లాంటి ప్రాంతాలలో రైతులు రోజువారి కూలీలుగా వారి పిల్లలు తల్లిదండ్రులు బిక్షటన చేసుకుంటూ పొట్ట నింపుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆయన కుటుంబానికి మూడు పూటలా అన్నం పెట్టడానికి ఇతర రాష్ట్రాలలో ఇంత దుర్భర జీవితం గడుపుతున్నాడు అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పడమటి ప్రాంత రైతుల మీద ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారు తెలిపారు ఈ ప్రాంతంలోని చెరువులను నింపామన్న నిబంధనతో డోను ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోవడం సరైనది కాదని బటన్ నొక్కిన ముఖ్యమంత్రి మీరు బటన్ నొక్కి ఎన్ని రోజులైనా చెరువులకు చెంగుడు నీళ్లు చలేదని కాకి లెక్కలతో కడుపు నింపుకునే ఈ ప్రభుత్వానికి తెలియజేయడం ఏమంటే మీరు చూపిన చెరువుల లిస్టులో ఒకటో ఆరో ఒక మాదిరి రైతాంగానికి ఉపయోగపడే చెరువులు ఉన్నాయి కానీ ఎక్కువ శాతం చిన్నపిల్లవాడు మూత్రం పోస్తే చెరువులు ఉన్నాయని అవి కూడా చెరువులేనా అని వారు ప్రశ్నించారు ఈ ప్రాంత రైతాంగాన్ని ఇంత పెద్ద ఎత్తున మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఈ ప్రాంత ఈ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు రైతాంగం తగిన గుణపాఠం చెబుతారని మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్పందించి తక్షణమే డోను ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు ప్రారంభించి రైతాంగాని ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు లేనియెడల రాబోవు రోజుల్లో ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అధికారుల కార్యాలయాలను స్తంభింపజేస్తాం అవసరమైతే జాతీయ రహదారి దిర్బంధం కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని వారు హెచ్చరించారుఈ సమావేశంలో సిపిఎం నాయకులు శివరాం రామాంజనేయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నెలాఖరులో గ్రూప్ 1, 2 నోటిఫికేషన్లు

విజయవాడ: ఈ నెలాఖరులోపు గ్రూప్ 1, గ్రూప్ -2 నోటిఫికేషన్‌లు ఇస్తామని, గ్రూప్-1లో 100, గ్రూప్-2 లో 900 పోస్టులు భర్తీ చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు.గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫిబ్రవరిలో నిర్వహించాలనుకుంటున్నామని చెప్పారు.ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2022 గ్రూప్ వన్ ప్రక్రియను రికార్డుస్థాయిలో తొమ్మిది నెలల్లో పూర్తి చేశామని గుర్తు చేశారు. ఈ గ్రూప్ వన్ ప్రక్రియ కూడా తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో రెండు పేపర్ల స్థానంలో ఒకే పేపర్ ఉంటుందని తెలిపారు. గ్రూప్ వన్ మెయిన్స్ లో అయిదు పేపర్లకు బదులు నాలుగే ఉంటాయన్నారు. ఇందులో రెండు పేపర్లు ఆబ్జెక్టివ్ తరహాలో, రెండు పేపర్లు డిస్క్రిప్షన్ తరహాలో ఉంటాయని చెప్పారు.లాంగ్వేజ్ లో రెండు పేపర్లకి బదులు ఒక పేపర్ మాత్రమే ఉంటుందన్నారు. సిలబస్ లో ఎటువంటి మార్పులు ఉండవన్నారు. నిరుద్యోగ అభ్యర్థులకు మేలు చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. యూపీఎస్సీ, మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లలో పరీక్షలను పరిశీలించిన తర్వాతే మార్పులు చేశామన్నారు. డిసెంబర్ లో 2200 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలోనే పరీక్షలు జరిపి జనవరిలో ఫలితాలు వెల్లడిస్తామన్నారు.




## హైదరాబాద్ లో చంద్రబాబుకు ఘన స్వాగతం



హైదరాబాద్: విజయవాడ నుంచి హైదరాబాద్ వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి టిడిపి పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గన్నవరం నుంచి విమానంలో చంద్రబాబు బేగంపేటకు చేరుకున్నారు. బేగంపేట నుంచి ఆయన జూబ్లీహిల్స్ లోని నివాసానికి వెళ్లనున్నారు. రేపు హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలో బాబుకు కంటి పరీక్షలు చేయనున్నారు. 50 రోజులు జైలు జీవితం గడిపిన చంద్రబాబు నాయుడు, వైద్య కారణాలతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌పై నిన్న బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

గురువారం 02-11-2023

## తెలుగు రాష్ట్రాల్లో హింసాత్మక రాజకీయాలు

భారత రాష్ట్ర సమితి ఎంపీ, దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేయడం సంచలనంగా మారింది. మొదట కారులో గజ్వేల్ ఆస్పత్రికి ఆ తర్వాత సికింద్రాబాద్ యశోదాకు తరలించారు. దాడి చేసిన వ్యక్తి కాంగ్రెస్ నుంచి బీజేపీకి వెళ్లిన వ్యక్తి అని మంత్రి మల్లారెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫోటోను ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. కానీ ఆ ఫోటోలో ఉన్నది దాడి చేసిన వ్యక్తి కాదని.. తానేననిఓ వ్యక్తి మీడియాకు మొరపెట్టుకున్నారు. మంత్రి హరీష్ రావు రాజకీయ కుట్ర ఉందన్నారు. సీఎం కేసీఆర్ మరింత ముందుకు వెళ్లి తమను ఎదుర్కోలేక దాడులు చేస్తున్నరని.. ప్రజలంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతల స్పందనతో ఇది రాజకీయం అయిపోయింది. తెలంగాణలో నక్సలిజం ప్రభావం తగ్గిన తర్వాత సమస్యాత్మక నియోజకవర్గాలు తగ్గిపోయాయి. అటవీ ప్రాంతంలో ఉండే నియోజకవర్గాల్లో త్వరగా పోలింగ్ ముగిస్తున్నారు కానీ.. భారీ-బలగాల మధ్య రెండో విడత పోలింగ్ పెట్టాల్సిన పరిస్థితి కనిపించడం లేదు. అలాగే ఫ్యాక్షన్ ప్రభావిత నియోజకవర్గాలు లేదా.. రాజకీయ హత్యలు చేసుకునే నియోజకవర్గాలు కూడా లేవు. అంటే తెలంగామ ప్రశాంతమైన రాష్ట్రం. ఎన్నికలు చెదురుమదురు ఘటనలు తప్ప ప్రశాంతంగా జరిగిపోయే రాష్ట్రం. ఎన్నికల ప్రచారంలో గతంలో రాజకీయ ప్రత్యర్థులు దాడులు చేసుకున్న సందర్భాలు కూడా తక్కువే. అయితే హఠాత్తుగా ఇప్పుడు ఓ అభ్యర్థిపై కత్తితో దాడి చేయడం సంచలనంగా మారింది. ఆ వెంటనే బీఆర్ఎస్ రాజకీయ ఆరోపణలు చేయడంతో రాజకీయం అయిపోయింది. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి విషయంలో పోలీసులు నిందితుడి ఉద్దేశం ఏమిటో చెప్పలేదు. కానీ దాడి తర్వాత ఆ వ్యక్తిని ఎంపీ అనుచరులు తీవ్రంగా కొట్టడంతో ప్రాణాపాయ స్థితిలో పడ్డాయి. అతన్ని కూడా ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తి బ్యాక్ గ్రౌండ్ ను పోలీసులు పరిశీలించారు. పాత కేసుల గురించి స్పష్టత లేదు. కానీ తొమ్మిది మీడియా సంస్థల నుంచి పొందిన ఐడీ కార్డులు ఉన్నాయని చెబుతున్నారు. అలాగే మీడియా ప్రతినిధి పేరుతో రాజకీయ నాయకులతో దగ్గరకు వెళ్లి దిగిన ఫోటోలు ఉన్నాయి. బీజేపీ నేతలతో దిగిన ఫోటోలు ఉన్నాయి. కాంగ్రెస్ నేత వీహెచ్‌తో దిగిన ఫోటోలు ఉన్నాయని చెబుతున్నారు. అతను ఫలానా పార్టీకి చెందిన వాడని కానీ.. కుట్రతో చేశారని కానీపోలీసులు ఇంకా ఎలాంటి వివరాలు ప్రకటించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి ఘటన జరిగిన వెంటనే బీఆర్ఎస్ నేతలు రాజకీయ పరమైన ఆరోపణలు చేశారు. ఇది ఎన్నికల సీజన్ కాబట్టి అది సహజమేనని అనుకుంటున్నారు. దుబ్బాక నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న రఘునందన్ రావు తనపై కొంత మంది విమర్శలు చేయడంపై మండిపడ్డారు. పోలీసులు నిష్పాక్షిక విచారణ చేయాలన్నారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో కేటీఆర్ కాంగ్రెస్ కండువాతో ఉన్న ఫోటోను చూపించి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణల్ని .. ఆ ఫోటోలో వ్యక్తి ఖండించాడు. దాడి చేసిన వ్యక్తి కేటీఆర్ చూపించిన వ్యక్తి వేర్వేరని ఆ వ్యక్తి వీడియో రిలీజ్ చేశారు. ఈ దాడి ఘటన, అనంతరం జరిగిన పరిణామాలు, రాజకీయాలు ఏపీలో 2019 ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో జరిగిన దాడి కేసు జ్ఞప్తికి తెస్తుందని సోషల్ మీడియాలో ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జగన్ పై దాడి ఘటనలో నిజాలేమిటో కోర్టులో ఇంకా తేలలేదు. నిందితుడు ఇంకా జైల్లో ఉన్నాడు. కానీ కుట్ర లేదని ఎన్ఐఏ కోర్టుకు తెలిపింది. అయితే లోతైన విచారణ కావాలని సీఎం జగన్ హైకోర్టుకు వెళ్లారు. ప్రస్తుతానికి కింది కోర్టులో దీనిపై విచారణ ఆగింది. అయితే ఈ ఘటనపై దాడి జరిగినప్పటి నుండి ఇప్పటి వరకూ రాజకీయం జరుగుతూనే ఉంది. ఇది వైఎస్ జగన్ పై అప్పటి అధికారపక్షం అయిన టీడీపీ చేసిన హత్యాయత్నమని వైసీపీ.. సానుభూతి కోసం ఐ ప్యాక్ తో కలిసి జగన్ మోహన్ రెడ్డి ఆడిన నాటకం అని వైసీపీ ఆరోపణలు చేసుకుంటూనే ఉన్నాయి. ఏ పార్టీ సానుభూతిపరులు ఆయా పార్టీల వాదన నిజమని నమ్ముతున్నారు. కోర్టుల్లో మాత్రం తేలడంలేదు.

## 28వ వార్డు లో పలు అభివృద్ధి కార్యక్రమాలు .



----.విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01:- ప్రజాభీష్టం మేరకు నంద్యాల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 28వ వార్డు పరిధిలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాం షావలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వార్డు పరిధిలో 36 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, వాటర్ పైప్ లైన్, కల్వర్టు ,డ్రైన్స్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలో ప్రతిరోజు ఆయా వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలియజేశారు.. గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటిని అక్కడికక్కడే అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తున్నామన్నారు.. . ఇందులో భాగంగానే 28వ వార్డు పరిధిలోని కేశన్న, సుంకయ్య, ప్రసాద్, శ్రీను, ఎల్లమ్మ కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు , వారందరినీ ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ కౌన్సిలర్స్ కలం భాష విజయ భాస్కర్ వైసీపీ నాయకులు సాయిరాం రెడ్డి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ పరిశ్రమ ఏర్పాటు కొరకు ఉద్యమిద్దాం- డివైఎఫ్ఐ

- డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్...

ఎమ్మిగనూరు నవంబర్ 1 విభారె న్యూస్.ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ పరిశ్రమ ఏర్పాటు కొరకు ఉద్యమించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని డివైఎఫ్ఐ ఎన్టీఆర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ జెండాను ఆవిష్కరించారు. 1980వ సంవత్సరం పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా నగరంలో అందరికీ విద్యా ఉపాధి కావాలంటూ ఏర్పాటైన డివైఎఫ్ఐ నేడు దేశంలోనే 2.10 కోట్ల సభ్యత్వం తో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. యువతకు ఉపాధి కావాలంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన సంఘం డివైఎఫ్ఐ అలాగే మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ ఖాలిస్తాను ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులైన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ అల్లూరి సీతారామరాజు బిస్మిల్ ప్రసాద్ లాంటి గొప్ప త్యాగధనులు ప్రముఖుల వారసత్వాన్ని దేశభక్తిని యువతలో పెంపొందించడం కోసం వారి జయంతి వర్ధంతుల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు ఉచిత ట్యూషన్ పాయింట్లు కరాటే శిక్షణ కేంద్రాలు నిర్వహించడం యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సెమినార్లు సభలు సమావేశాలు ఉద్యోగాల నోటిఫికేషన్ లపై అవగాహన సదస్సులు నిర్వహించి సరైన మార్గంలో ప్రయాణించే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు. అదేవిధంగా ఎమ్మిగనూరులో కూడా టెక్స్టైల్స్ పరిశ్రమ ఏర్పాటు కొరకు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల సాధనకై యువత ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవి, భాస్కర్, ఉపేంద్ర, నాగరాజు, శ్రీకాంత్, వారి, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు.



ఎమ్మిగనూరు నవంబర్ 1 విభారె న్యూస్.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని బుధవారం రోజు శ్రీ వాసవి కళ్యాణమండపం నందు ఆర్యవైశ్య సంఘ సభ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని, భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని పొట్టి శ్రీరాములు లాంటి వ్యక్తుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మనం నడుచుకోవాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులందరూ పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాన్నిపరామర్శించిన గౌతమ్ రెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 1 బుధవారం ప్యాపిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లా బకాష్ గారి భార్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మన్నె గౌతమ్ రెడ్డి వారితో పాటు ప్యాపిలి పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య, మౌలాలి రెడ్డి, వలి ఖాజా పీరా పుల్లయ్య, ప్రతాప్ రెడ్డి, చాకలి సుంకన్న సివిలి రాజు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్సార్ సంపూర్ణ పోషణ .. గర్భవతులు,బాలింతలకు ఆరోగ్య రక్షణ..



కోసిగి,నవంబర్ 01(విభార్ న్యూస్) ముఖ్యమంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డి గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న షౌష్ఠిక ఆహారాన్ని గత ప్రభుత్వానికి బిన్నంగా,బలవర్ధకమైన ఆహారాన్ని వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భవతులు,బాలింతలకు ఆరోగ్య రక్షణగా నిలుస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి పేర్కొన్నారు.బుదవారం కోసిగి మండలం జంపాపురం అంగన్వాడీ కేంద్రం -3 మరియు 5 నందు అంగన్వాడీ కార్యకర్తలు లలిత, వనజాక్షిలు ఏర్పాటు చేసిన మొదటి గర్భవతి వేడుక,అన్నప్రాసన కార్యక్రమాల్లో సూపర్వైజర్ విజయకుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భవతిగా నమోదు చేసుకున్న నెల నుంచి వైయస్సార్ సంపూర్ణ పోషణ అందివ్వడం జరుగుతుందని,7నెలల పిల్లలకు బాలామృతం పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలు ప్రతి నెల మొదటి, మూడో బుధవారం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాడు నేడు ఏఈ రంగరాజు,అంగన్వాడీ కార్యకర్తలు సరోజ,రామలక్ష్మి,లక్ష్మి ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యువదళం లో భారీగా యువకుల చేరిక

-యువత రాజకీయం ఎదగాలని పిలుపు



మాల మహానాడులో చేరిన యువత...

ఎమ్మిగనూరు నవంబర్ 1 విభారె న్యూస్.యువత రాజకీయంగా ఎదగాలని మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో జై భీమ్ యువ దళం జిల్లా అధ్యక్షులు నల్లన కార్యదర్శులు బలరాముడు రాముడు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల యువత పెద్ద ఎత్తున చేరారు. మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల యువతకు చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయన ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి జాతి కోసం పడుతున్న కష్టం లో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి న్యాయం చేయడం లో ఆయనకు ఆయనే సాటి అని యువత తెలిపారు. ఇకపై జైభీమ్ యువదళం సైన్యం లో చేరే యువకులు స్వతంత్ర గా రావచ్చని దేశ భవిష్యత్ యువత పై ఆధార పడి ఉందని యువదళం జిల్లా నాయకులు బలరాం రాముడు తెలిపారు.75 సంవత్సరాల గా రాజకీయం ముసుగులో నష్ట పోయింది చాలని ఇక పై ఎక్కడ సామాన్యులకు అన్యాయం జరిగిన అక్కడ యువదళం ఉంటుంది అని డబ్బు అహంకార మదం తో సామాన్యులను పిడిస్తున్న వారి భరతం పడతామని తెలిపారు.ఈ దళం లో కులమతలు లేవని అందరు కలిసి కట్టుగా ఉండి జరిగిన అన్యాయం ని ఎదురించి సాదించుకోవటమే అని తెలిపారు. సామాన్యుల పాలిట శక్తి గా దోపిడి దారుల పాలిట సింహం స్వప్నం గా అవతరిస్తాం అని తెలిపారు.దేశం యొక్క దశ దిశాను మార్చే శక్తి ఒక యువతకే ఉందని జై భీమ్ యువదళం జిల్లా అధ్యక్షులు నల్లన్న తెలిపారు.రాజకీయంగా యువత ఎదగాలని తెలిపారు.కార్యక్రమం లో బోయ లోకేష్ ఖాసీం రాంకోటి మౌలాలి లక్ష్మి కాంత్ రాజకుమార్ చాకలి మల్లికార్జున వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధ అభివృద్ధి వైసిపి లక్ష్యం -ఎమ్మెల్యే ఎర్రకోట.

- రోడ్డు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట.

ఎమ్మిగనూరు నవంబర్ 1పట్టణంలో వెంకటాపురం కాలనీ నుండి మిలిటరీ కాలనీ మీదుగా కోసిగి రోడ్డు వరకు రోడ్డు వేయటకు అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి,నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు.గత కొంత కాలంగా పెండింగ్ వున్నా రోడ్డు సమస్య తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ రోడ్డు ఏర్పాటు అయితే పట్టణ ప్రజలకు రాకపోకలు సజావుగా సాగుతాయి. దీనికి సంబందించిన రోడ్డు మ్యాప్, స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, కమీషనర్ గంగిరెడ్డి టిపిఓ గోపాలకృష్ణ ,డిఈఈ,వార్డు కౌన్సిలర్ సంబంధిత అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విభారె



## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఆళ్ళగడ్డ ప్రతినిధి నవంబర్ 01 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ పట్టణంలో స్వామి వివేకానంద విశ్వ మానవ సేవ సమితి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంత మార్కెట్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళుల్పించారు, ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేకించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెబుతూ తెలుగు ప్రజల కోసం ఆత్మార్పణగాంచినటువంటి మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు గారిని అలాగే తెలుగువారి ఐక్యతను తెలుగు ప్రజల మనోభావాల కోసం పోరాడిన మహనీయుడు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసి తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించినటువంటి మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు అని తెలుగు ప్రజలు ఆ మహనీయుడు అందించిన ప్రత్యేక రాష్ట్ర ఫలాలను సముద్రం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు వర్ధనా చారి, సభ్యులు గుండా రవి,చిరంజీవి, హరి, రాజశేఖర్, మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## టేస్టీ బౌల్ వై.పి.ఎల్. సీజన్ ఫోర్ విజేత బుల్స్ బుల్లెట్.

- రన్నర్ గా లెవెన్ లైన్స్
- విజేతలకు బహుమతులు అందజేసిన అగ్రహారం నాగిరెడ్డి కాంత్ రెడ్డి బజార్ రెడ్డి వీరారెడ్డి
- విన్నర్ కు 20 వేలు రన్నర్ కు 10 వేలు షీల్డ్ లు.







ఎమ్మిగనూరు నవంబర్ 1 విభారె న్యూస్.టేస్టీ బౌల్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన వై.పి.ఎల్ సీజన్ ఫోర్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఫైనల్ మ్యాచ్ హోరాహోరీ గా జరిగింది. ఫైనల్ మ్యాచ్ బుల్స్ బుల్లెట్ టీమ్ లేవేన్ లైన్స్ టీమ్ లు తలపడ్డాయి.బుల్లెట్ బుల్స్ నిర్ణీత 10 వ ఓవర్లలో 134 పరుగులు చేయగా లెవెన్ లైన్స్ 10 వోవర్లకు 75 రన్నులు 7 వికెట్లు కోల్పోవడంతో జరిగింది. విజేతలకు సినీ నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి వైసీపీ నాయకులు కాంత్ రెడ్డి వీరారెడ్డి బజార్ రెడ్డి జర్నలిస్ట్ లు రామంజి అబ్దుల్ రజాక్, శరత్, షబ్బీర్ లు అతిథులుగా పాల్గొని విన్నర్ రన్నర్ లకు బహుమతులు అందజేశారు.విజేతకు 20 వేల రూపాయలతో పాటు సీల్డ్ ను రన్నర్ కు 10 వేల రూపాయలతో పాటు షీల్డ్ ను అందజేశారు.ఈ టోర్నమెంట్ లో 10 మచ్ లు పాల్గొనడం జరిగినదని నిర్వాపకులు విజయ్ కుమార్ రెడ్డి,వినోద్ రెడ్డి లు తెలిపారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జలంధర్ 2 ఓవర్స్ /15 రన్స్ -3 వికెట్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. టర్నమెంట్ నిర్వహణకు సహకరించిన వారికి అంపియర్ లు ఈరన్న నేత రమేష్ మారుతి దస్తగిరి కిట్టు కామెంటర్ సంజు కి కృతజ్ఞతలు తెలిపారు.

## 36 వార్డు సచివాలయం లో కంటి అద్దాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ శిల్పా నాగిని రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01 :-నంద్యాల పట్టణంలో 36 వార్డు సచివాలయం యందు కౌన్సిలర్ శిల్పా నాగిని రెడ్డి వైయస్ ఆర్ వెలుగు పదకం కింద వృద్దులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ సూర్య నారాయణమ్మ. సచివాలయ సిబ్బంది. వాలింటర్స్ పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో ఆరు కరువు మండలాలే ప్రకటించడం సిగ్గు సిగ్గు

---సీపీఐ జిల్లా నాయకులు విమర్శ





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01 :- నంద్యాల జిల్లాలో 29 మండలాల్లో కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయి కానీ ప్రభుత్వం 6 మండలాలే కరువు మండలాలుగా ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్. జి.సోమన్న పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలో కరువు విలయతాండవంతో రైతులు విలవిలలాడుతుంటే ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు . నంద్యాల జిల్లాలో పడమటి ప్రాంతాలలో సరైన సమయంలో వర్షాలు పడక ఎండిన పంటలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కొంతమంది రైతులు పొట్ట చేత పట్టుకొని పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలనిలేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 1 బుధవారం డోన్ పట్టణం లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని, మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ నాడు ఆమరణ నిరాహారదీక్ష చేసి,ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు గారని కొనియాడారు.ఆయన శరీరం కుళ్ళి, కృశించి, నశించి చనిపోతే, ఆయన శవాన్ని మద్రాసు వీధుల్లో ఊరేగిస్తూ, ఘంటసాల తెలుగు వారిని రెచ్చగొట్టే విధంగా పాట పాడితే, అంత వరకు ఏమీ పెట్టినట్లు ఉండే తెలుగు వారు వీధుల్లోకి వచ్చి ధ్వంసం చేశారు. అప్పుటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ను ప్రకటించారు. అప్పుడు కర్నూలు రాజధానిగా చేసుకొని పరిపాలన సాగించారు.ఆ తర్వాత నిజాం పాలన నుండి హైదరాబాద్ ను విలీనం చేసి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. నేడు పొట్టి శ్రీరాములు గారి పేరు నెల్లూరు జిల్లా కు పేరు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి,




వెంకటరమణ, వెంకట లక్ష్మీ, లక్ష్మయ్య, అనంత శ్రీనివాసులు,రాధ, అల్లిపిర, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, భూ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్,సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు













ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్:29 వ వార్డులో సంగాల సుదర్శన్ రెడ్డి నగర్,సొసైటీ కాలనీలలోదాదాపు 40 లక్షల రూపాయల వ్యయంతో తాగునీటి సరఫరా పైపులైన్ కు భూమిపూజ చేసిన మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ.కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు,నగర మేయర్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ.బీవై.రామయ్య గారు...ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి,పలువురు కార్పొరేటర్లు,వైఎస్సార్ సీపీ నాయకులు,వార్డులోని వైఎస్సార్ సీపీ నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## సైబర్ నేరగాళ్ల ఆట కట్టించిన ఆళ్లగడ్డ పోలీసులు...

అదుపులో ముగ్గురు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి వెంకట్రామయ్య

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 01 విభారె న్యూస్:- సైబర్ నేరాలకు పాల్పడే ముగ్గురిని ఆళ్లగడ్డ పోలీసులు ఎంతో చాకచక్యంగా పట్టుకొని వారి ఆట కట్టించారు.. ఇందుకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం డిఎస్పి వెంకట్రామయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రికి చెందిన హాజీరాంబి అను మహిళకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఆరోగ్యశ్రీ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకుని, మీ ఇంట్లో ఎవరైనా చనిపోయారా? ఒకవేళ ఎవరైనా చనిపోయి ఉంటే మీకు 35,000 రూపాయలు ఆరోగ్యశ్రీ ద్వారా వస్తుందని మీ ఫోన్ పే నెంబర్ చెప్పండి అని అడిగాడు. ఆమెకు ఫోన్ పే లేకపోవడంతో తమ్ముడు వరస అయ్యే ఫక్రుద్దీన్ అనే వ్యక్తికి చెప్పగా అతను ఆ గుర్తుతెలియని వ్యక్తితో మాట్లాడగా, నీ ఫోన్లో జీరో బ్యాలెన్స్ ఉంటేనే డబ్బు వస్తాయి నీ అకౌంట్లో ఉన్నవి నేను పంపే యూపీఐ ఐడికి పంపించు నీకు మొత్తం డబ్బులు ఆరోగ్యశ్రీ డబ్బుతో పాటు తిరిగి పంపిస్తామని చెప్పాడు. దాంతో ఫక్రుద్దీన్ అతని మాటలు నమ్మి అతను పంపిన యూపీఐ ఐడిని క్లిక్ చేసి ఫోన్ పే ద్వారా రెండు దఫాలుగా మొత్తం 18,998 రూపాయలు పంపినాడు. ఎంతసేపటికి ఫోన్ పే లో డబ్బు రాకపోవడంతో సదరు బాధితుడు ఆ గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది . దాంతో మోసపోయానని తెలుసుకున్న ఫక్రుద్దీన్ ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సూచనల మేరకు, నంద్యాల అడిషనల్ ఎస్పీ వెంకట్ రాముడు మరియు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు ఈ సైబర్ కేసును ఛాలెంజ్ గా తీసుకొని దర్యాప్తు ముమ్మరంగా కొనసాగించారు . సాంకేతిక నైపుణ్యము ఆధారంగా ఇందులో ముద్దాయిలను గుర్తించారు. అందులో భాగంగా బుధవారం చాగలమర్రి గ్రామంలోనిప్రొద్దుటూరు రోడ్డు వద్ద ఈ కేసులో ముద్దాయిలు వీరనాల బాలాజీ, ఆవుల శ్రీరామ్, గిడ్డంగి మాబు హుస్సేన్ లను అరెస్టు చేసి రెండు లక్షల 71 వేల రూపాయలు నగదు, నాలుగు గ్రాముల తూకం ఉన్న రెండు బంగారు నాణేలు వాటి విలువ 26,677 రూపాయలు స్వాధీనపరుచుకున్నారు. అంతేకాకుండా ఈ కేసులో ఫిర్యాది పక్రుద్దీన్ సైబర్ సెల్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయగా అకౌంట్లు ఎటువంటి లావాదేవీలు జరగకుండా ఫ్రీజ్ చేసిన 18,998 రూపాయలతో కలిపి మొత్తం 3,16,675 రూపాయలు, అలాగే మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా సరే లింకు పంపించిన క్లిక్ చేయకుండా, ఎవరికి ఓటిపిలు చెప్పకుండా జాగ్రత్త వహించవలసిందిగా కోరారు.

## డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి..

మన మంత్రిగారికి -అధికారులకు

డోన్,ప్యాపిలి మండలాల ప్రజల దీన పరిస్థితి కనిపించలేదా.. కాంగ్రెస్విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 1 డోన్,ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, డోన్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి ఆధ్వర్యములో స్థానిక డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి ఒస్థానిక తహశీల్దార్ గార్లకు సంయుక్తంగా వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్నటి దినం వివిధ జిల్లా ను కరువు మండలాలు గా ప్రకటించింది, అందులో నంద్యాల జిల్లాలోని డోన్ ,ప్యాపిలి మండలాలను కరువు మండలాలు ప్రకటించక పోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ,అధికారులు నిర్లక్ష్యం చేసి ఈ మండలలరైతులనదగాచేసిందని, పత్తి, వేరుశెనగ, కంది, ఆముదం, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటల రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మొత్తం ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, పంట పెట్టుబడి కోసం బ్యాంకుల్లో మరియు కొంతమంది రైతులు ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పుచేసి పంట వేయడం జరిగిందని, అయితే ఇప్పుడు పంట పూర్తి స్థాయిలో రాక పోవడం తో డోన్, ప్యాపిలి మండల రైతులు నిరాశలో నిస్పృహ లలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నారని,ఈ ప్రాంత రైతుల ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ,ఇక్కడి స్థానిక అధికారులు,మన మంత్రిగారు ఇక్కడి పేద రైతుల పరిస్థితి గమనించలేదని, డోన్ ,ప్యాపిలి,బేతంచెర్ల మండలాల రైతులు అందరూ మీకు ఓట్లు వేసి గెలిపిస్తే మీరు మాత్రం కేవలం మీ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించుకోవడం మా మండలాల రైతులను కించపరచారని, ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారని, ఈ ప్రాంతములో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని,వారి తల్లిదండ్రులు చేసిన అప్పులు తీర్చుకోవడానికి తల్లిదండ్రులతో కలసి ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని వారు అన్నారు.కావున ఇప్పటికైనా స్పందించి డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలు గా ప్రకటించి, కరువు సహాయక చర్య చేపట్టి,అన్ని రకాల విద్యార్థుల ఫీజులను రద్దుచేసి చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రములో డిసిసి కార్యదర్శి యు.జనార్దన్,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.శేఖర్ ,డోన్ మండల అధ్యక్షుడు వడ్డే రాజశేఖర్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ యెస్.లక్ష్మన్న,తదితరులు పాల్గొన్నారు..

# వర్షాలు లేక, సాగునీరు అందక, రైతులు వలసకు వెళుతుంటే వైసిపి ప్రభుత్వం ఏం చేస్తుంది





పెద్దకడబూరు నవంబరు 01 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలం తారాపురం, రంగాపురం, చిన్న కడబూరు గ్రామాలలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి రాష్ట్రంలో వర్షాలు లేక , సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఈ వైసిపి నాయకులను ఇంటికి పంపాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు పెద్దకడబూరు మండలం తారాపురం రంగాపురం చిన్న కడబూరు గ్రామాలలో క్లస్టర్ ఇంచార్జి నరవ రమాకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముందుగా శ్రీ తారాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు అలాగే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు ప్రజలకు మంచి జరగాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని పాలకుర్తి తిక్కారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం బాధ్యులు లక్ష్మన్న, జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ బసల దొడ్డి ఈరన్న, ఆర్ టి ఎస్ కన్వీనర్ దశరధి రాముడు, బీసీ సాధికార రాష్ట్ర సభ్యులు కురువ మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, తలారి అంజి, భరత్ కుమార్ స్వామి, చిన్న తుంబలం వీరేష్ గౌడు, శివ, బొగ్గుల నరసన్న, ప్రవీణ్, సుధా చిన్నకడబూరు నరసన్న, రంగాపురం మహాదేవ, నల్లారెడ్డి, బసల దొడ్డి కృష్ణ, చిన్న, తదితరులు పాల్గొన్నారు

# సెంటినరీ హాలులో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01:- ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని స్మరించారు. భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పొట్టి శ్రీరాములు లాంటి వ్యక్తుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ కలాం, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణం కూడా వదులుకునేందుకు సిద్ధమైన అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు . సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు జ్ఞాపికలను అందజేశారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ...

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01:- నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. అమరజీవిశ్రీపొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికిపూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ నవంబరు



1వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి తమ ప్రాణాల సైతం త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారిని స్మరించుకోవడం ఎంతైనా అవసరమని, పొట్టి శ్రీరాములు గారు మహాత్మా గాంధీ బోధించిన సత్యం,అహింస, హరిజనోద్ధరన అనే ఆశయాల కొరకు కృషి చేసినాడు అని,భారత దేశంలో తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు గారి యొక్క త్యాగ ఫలితమే ఈరోజు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని జిల్లా ఎస్పీ గారు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ జి .చంద్రబాబు ,డిఎస్పి రంగముని ,ఆర్ ఐలు సుధాకర్ ,మంజునాథ్ , శ్రీనివాసులు మరియు ఆర్.ఎస్.ఐ లు అల్లావుద్దీన్ , దాదాపీరా ,సోమశేఖర్ ,వీరన్న ,హర్షవర్ధన్ రెడ్డి. పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళిటీడీపీతో కలిసి జనసేన ప్రచారం



పెద్దకడబూరు నవంబరు 01 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు బాబుతోనే గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డితో కలిసి జనసేన పార్టీ ఇంచార్జీ వాల్మీకీ లక్ష్మన్న పెద్దకడబూరు మండలంలోని తారాపురం, రంగాపురం, చిన్నకడబూరులలో టీడీపీ అధినేత చంద్రబాబు రాబోయే రోజుల్లో అమలు చేసే ఆరు సంక్షేమ పథకాలు గురించి ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ లక్ష్మన్న పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ..



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 01 విభారె న్యూస్. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ...అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలం,తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని,ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవిగా పేరొందిన మహాపురుషుడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబు,ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ ఐ లు వియస్ రమణ, పోతలరాజు,శివారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01:-.నవంబర్ 01 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. ఆర్ ఓ కృష్ణ. ఎమ్ ఈఈ రమణ మూర్తి . మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తదితరులు . పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ...అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలం,తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని,ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవిగా పేరొందిన మహాపురుషుడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం నలుగురు అరెస్టు

పెద్దకడుబూరు నవంబరు 01 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు గ్రామానికి చెందిన కళింగ, దస్తగిరి, మొట్రు ఈరన్న, మొట్రు రామాంజనేయులు అనే నలుగురు వ్యక్తులు కర్ణాటక మద్యంను తీసుకొని వస్తుండగా బుధవారం దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి 4 బాక్సు 784 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.



## ఈవీఎం గోడౌన్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.

కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 01 విభారె న్యూస్. కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఈవీఎం గోడౌన్ను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ బుధవారం తనిఖీ చేసి భద్రత ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఈవిఎం గోడౌన్ పరిసర ప్రాంతంలోకి అనుమతి లేనిదే ఎవ్వరినీ అనుమతించరాదని సంబంధిత పోలీసు అధికారులకు,విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ పాల్గొన్నారు.




## శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01:- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ సర్కిల్ నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డా:మనజీర్ జిలాని సమూన్ , జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి , మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, అడిషనల్ ఎస్పీ వెంకటరమణ , డిఆర్ఓ పుల్లయ్య మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ , తదితర అధికారులు. పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగ ఫలం. ఎంతో మంది పోరాట ఫలితంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నేడు వారి స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర ప్రజలుగా మనం బలపడుతూ ఈ దేశాన్ని మరింత బలపరిచేందుకు ఎన్నో అడుగులు ముందుకు వేస్తున్నామని అన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరువు మండలాలను ప్రకటించిన ప్రభుత్వం

పెద్దకడుబూరు నవంబరు 01 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలమును కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించింది కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి తీవ్ర వర్షపాతం ఏర్పడింది. ఈ నేపథ్యంలో జిల్లాలో 27 మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఆలూరు, ఆస్పరి, సి. బెళగల్, చిప్పగిరి, దేవనకొండ, గోనెగండ్ల, గూడూరు, హ్పాళగుంద, హాలహర్వి, కల్లూరు, కోడుమూరు, కోసిగి కౌతాళం, కర్నూలు అర్బన్, మద్దికేర, మంత్రాలయం, నందవరం, పత్తికొండ, పెద్దకడబూరు మండలాలు ఉన్నాయి.



# అంగన్వాడీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలిన..

కోసిగి,నవంబర్ 01(విభారె న్యూస్) నాడు నేడు పథకం క్రింద కోసిగి మండలం జంపాపురం గ్రామంలో తల్లిదండ్రులు కమిటీ నేతృత్వంలో నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రం -5 భవన పైకప్పు పనులను బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి,నాడు నేడు ఏఈ రంగరాజు స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో నాడు నేడు పథకం కింద ఒక్కొ భవనం 16లక్షల రూపాయలతో 7 అంగన్వాడీ భవనాలు మంజూరు కాగా,6 భవనాలు వివిధ దశల్లో నిర్మాణం జరుగుతుందని, జంపాపురం నందు పైకప్పు (స్లాబ్) పనులను ఈరోజు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వనజాక్షి పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**